## XI TALENT SHOW
**(6-02-1989)**

*Venue:*
*VHS, Armoor*

| | | |
|---|---|---|
| Chief Guest | : | **SRI C. KANKAMBARA RAJU,** *(Editor, Andhra Bhoomi Weekly)* |
| Presided by | : | Sri **MALLIK,** *(Famous Telugu Cartoonist)* |
| Guest of Honour | : | Sri **G. RAJA REDDY,** *(Industrialist)* |



Sri **G. Raja Reddy,** *(Industrialist), presenting a memento to Chief Guest.* ***Sri C. Kanakambara Raju,*** *Editor, Andhra Bhoomi.*



**Sri C. Kankambara Raju,** *(Editor Andhra Bhoomi Weekly),* Sri **Mallik,** *(Famous Telugu Cartoonist)* & Sri **G. Raja Reddy,** *(Industrialist)*




***Karate by Children.***

**టాలెంట్ షో...**

ఇటీవల జరిగిన విజయ్ పబ్లిక్ స్కూల్ ఆర్మూర్ టాలెంట్‌షో సందర్భంగా ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రభూమి వార పత్రిక ఎడిటర్ శ్రీ సి. కనకాంబరరాజు, ప్రముఖ కార్టూనిస్ట్ మల్లిక్ ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసారు.

**తేదీ : 7-2-1989**

**2/89**



***Smt. Amrutha Latha, presenting a memento to the Chief Guest Sri C. Kanakambara Raju***



***Karate students with the instructor Sri Bojanna.***



***Smt. Catherine, Principal welcoming the Guests.***

### About the promoter....

She is a best teacher. She is an efficient administrator. She is an excellent artist. In short she is a woman of parts.

**-T. KAVITHA DIWAKAR,** B.A.,B.Ed.



# రేపటి పౌరుల్ని తీర్చిదిద్దుతున్న విజయ్ పబ్లిక్ స్కూల్

**ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా చెలామణీ అవుతోన్న కాలంలోనే విద్య వరప్రసాదంగా చిత్తశుద్ధితో నిర్వహించే స్కూళ్లు కూడా మనకున్నాయి! అటువంటి పాఠశాలను పాఠకులకు పరిచయం చేసే ఫీచర్‌లో విజయ్ పబ్లిక్ స్కూల్ గురించి మొదట ప్రచురిస్తున్నాం.**

విద్యాబోధన పవిత్ర కర్తవ్యంగా, క్రమశిక్షణ ప్రథమ సూత్రంగా, నేటి బాలలను రేపటి సమాజంలో ఉన్నతులుగా తీర్చిదిద్దాలనే తపనతో విద్యాలయాన్ని నిర్వహిస్తున్నవారు అరుదు. అటు వంటి ఆదర్శవంత మైన స్కూల్ విజయ్ పబ్లిక్ స్కూల్.

తొలిసారిగా 1980లో ఆర్మూర్‌లో విజయ్ పబ్లిక్ స్కూల్ స్థాపించారు. 1981లో నిజామాబాద్‌లో రెండో శాఖను ప్రారంభించారు.

కేవలం - పాఠాలు చెప్పడం, తరగతులు పాస్ చేయించడం వరకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నిగూఢంగా దాగివున్న ప్రతిభా సంపత్తుల్ని వెలికితీసి, వాళ్ళని ఆయా రంగాల్లో నిష్ణాతులుగా తయారుచేయడం విజయ్ పబ్లిక్ స్కూల్ ప్రత్యేకత. చాలా స్కూళ్ళలో సర్వసాధారణంగా కనిపించే లోపాలు ఈ స్కూల్‌లో మనకు కనిపించవు.

సంతృప్తికరమైన జీతాలు, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యంతో టీచర్ల ఆర్థిక స్థితిని పెంచి ఉత్సాహంతో ఆసక్తిగా పాఠం చెప్పేలా చేయడం, ట్రెయిన్డ్ టీచర్స్‌ని నియమించడం, ప్లేవేమెథడ్స్‌లాంటి ఆధునిక పద్ధతులలో విద్యా బోధన, 35 మందికి మించకుండా క్లాస్ స్ట్రెంగ్త్, 1:22 టీచర్ స్టూడెంట్ రేషియో, ప్రతిఏటా స్కూల్ ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన స్టూడెంట్స్‌కి బంగారు, రజిత, కాంస్య పతకాల బహూకరణ.... మొదలయిన ఉన్నత విలువలతో ఈ స్కూల్‌ని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

ఏడాదికోసారి ఈ స్కూల్‌వారు నిర్వహించే 'టాలెంట్ షో' విద్యార్థులపట్ల యాజమాన్యం ప్రదర్శించే శ్రద్ధకి, విద్యార్థులలో దాగిన ప్రతిభకి ప్రతిబింబంగా నిలుస్తుంది. ఈ టాలెంట్‌షోలో కరాటే, యోగాసనాలు, చిత్రలేఖనం, సంగీతం, నృత్యనాటకం మొదలైన కళల్లో విద్యార్థులు ప్రదర్శించే నైపుణ్యం చూపరులను ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది.

పిల్లల మనస్తత్వాన్ని తెలుసుకుని, ఆత్మీయంగా మెసలేది తల్లే. తల్లి ప్రభావం పిల్లలమీద తప్పకుండా వుంటుంది. అందుకనే ఈ స్కూలు వారు 'మదర్స్ మీట్' ఏర్పాటు చేస్తుంటారు. వారితో పిల్లల సమస్యలు చర్చించడమే కాకుండా తమ స్కూల్లో చదివే విద్యార్థుల తల్లులకి కూడా కొన్ని ఆటల పోటీలు నిర్వహిస్తుంటారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫెడరేషన్ వారు హైదరాబాద్ లో నిర్వహించిన ఆటల



**అమృతలత - సెక్రటరీ**

పోటీలలో విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు అత్యధిక సంఖ్యలో బంగారు పతకాలు, షీల్డ్‌లు సాధించడం ఈ స్కూల్ అన్ని రంగాల్లో సాధించిన ప్రగతికి, స్వార్థంలేని విద్యాబోధనకి సాక్ష్యంగా నిలుస్తుంది.

విజయ్ పబ్లిక్ స్కూల్ అధినేత అమృతలత కృషి ఎంతో ప్రశంసనీయమైనది. ఉన్నతమైన భావాలతో సమాజానికి ప్రయోజకులైన పౌరులను అందించాలనే ధ్యేయంతో అమృతలత స్కూల్‌ని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

విజయ్ పబ్లిక్ స్కూల్ స్థాపన, ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యాబోధన, విద్యాసంస్థల నిర్వహణ మొదలైన విషయాల గురించి స్కూల్ సెక్రటరీ అమృతలతను అడిగితే....

" భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన మన దేశానికి ఒక లింక్ లాంగ్వేజ్ కావాలి. అందుకు ఇంగ్లీష్ కన్నా మరో ప్రత్యామ్నాయం లేదు. అంతేకాకుండా ఒక దేశపు సాంకేతిక పరిజ్ఞానం మరో దేశంవారు తెలుసుకోడానికి ఇంగ్లీషు ఒక్కటే మాధ్యమం. అసలు ఇంగ్లీషు సాహిత్యం చదివి ప్రభావితమై సంఘ సంస్కరణలకు పూనుకున్నారు రాజా రామ్మోహన్‌రాయ్. ప్రాక్టికల్‌గా కూడా ఆలోచిస్తే కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌ఫర్స్ వుంటాయి ! అలాంటి వారి పిల్లలు రాష్ట్రం మారినప్పుడు ఏ మీడియం చదవాలి ? ప్రాంతీయ భాషలోనే విద్యాబోధన జరగడం వల్ల విద్యార్థులు ఒక్క ప్రాంతానికే పరిమితం అయిపోయి, రాష్ట్ర సరిహద్దులు దాటగానే 'టచ్‌మీనాట్' మొక్కల్లా ముడుచుకు పోవలసి వస్తుంది". అని అన్నారు.

మాతృభాషలో విద్యాబోధనవలన సబ్జక్ట్ బాగా అర్థం అవుతుందనే అభిప్రాయంతో అమృతలత ఏకీభవించలేదు.

"పసి వయసులో పిల్లలు ఏదైనా ఇట్టే నేర్చుకుంటారు. చిన్నప్పటినుండీ ఏ మీడియంలో విద్యాబోధన చేస్తే ఆ మీడియంలో వారికి ఏది చెప్పినా అర్థం అవుతుంది ! అసలు అర్థంకాదనే సమస్యే ఉండదు." అని చెప్పారు.

ఇంగ్లీషు మీడియం స్కూళ్ళని "మమ్మీ డాడీ స్కూళ్లు"గా అనుకునే విషయాన్ని ప్రస్తావించి నపుడు....

" మనది ప్రజాస్వామ్య దేశం. ఎవరి కిష్టమైన రీతిలో వారు విద్యను ఆర్జించే స్వేచ్ఛను కలిగి వున్నారు.... కాబట్టి ఎవరు ఏ మీడియంలో చదివినా..... ఒకరినొకరు ఎగతాళి చేసుకోకూడదు." అని సలహా ఇచ్చారు అమృతలత.

ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళలో వసూలు చేస్తున్న ఫీజులు, వ్యాపార దృక్పథం గురించి అడిగినపుడు:

"టీచర్లకు ఇచ్చే జీతం తక్కువ, వారినుండి తీసుకునే శ్రమ ఎక్కువ, పిల్లల దగ్గరనుండి తీసుకునే ఫీజులు ఎక్కువ.... ఇలాంటి విద్యాసంస్థలు కొన్ని వున్నాయి. వాటివలన ప్రైవేట్ స్కూళ్ళన్నీ ఇలాంటివే అనే అభిప్రాయం ఏర్పడిపోయింది ! ఈ సమాజంలో మంచీ, చెడ్డా రెండూ వున్నాయి. అలాగే స్కూల్స్‌లో కూడా! ఫీజుల రూపంలో వసూలు చేసే ప్రతీ పైసాని విద్యార్థుల, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఖర్చుచేసే విద్యాలయాలు కూడా వున్నాయి." అని వివరించారు.

"ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించడం తల్లిదండ్రులకు ఇష్టంలేదు. ప్రైవేట్ స్కూళ్ళలో పిల్లలు చదవాలి గానీ.... పైసా ఖర్చు కాకూడదనుకుంటారు కొందరు. గవర్నమెంట్ స్కూల్స్‌లో ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుంది. కానీ ఎయిడ్ లేని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం టీచర్ల జీతాలకీ, బిల్డింగ్ అద్దెకీ, ఇతర నిర్వహణకూ డబ్బు ఎక్కడ్నుంచి తెస్తుంది చెప్పండి ?" అని ప్రశ్నించారు అమృతలత.

చదువుతోపాటు సంస్కారం, ఆత్మస్థయిర్యం, తెలివితేటలు, క్రమశిక్షణ.... పిల్లల్లో పెంపొందించడం, ముఖ్యంగా ప్రాథమిక దశలోనే జరగాలి. అందుకు ప్రైమరీ పాఠశాలలే సరైన శిక్షణ ఇస్తాయి. ఈ విషయాన్ని అర్థం చేసుకున్న ప్రతి స్కూలూ.... విజయ్ పబ్లిక్ స్కూలు లాగా ఆదర్శవంతంగా తయారవుతుంది !

ఆంధ్రభూమి
సచిత్ర వార పత్రిక
తేదీ: 16-2- 1989
1/89

విద్యార్థులకోసం 'విజయ్' ఇంటింటికీ - కారుల్లో - పైరవీకార్లని పంపదు ! కమీషన్ల సంస్కృతిని ప్రోత్సహించదు !
తనని నమ్మి, వచ్చి, తలుపుకొట్టిన విద్యార్థుల్ని.... సాటి విద్యార్థుల మధ్య.... అజేయులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యతని తలకెత్తుకుంటుంది !

**అంకితభావం ఒక్కటే 'విజయ్' విజయ రహస్యం.**